అవగాహన లేకే పిపిపిపై విమర్శలు

కోటబొమ్మాళి : మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణతో వైద్య కళాశాలు ఆధునిక సౌకర్యాలతో వైద్యం అందుబాటులో వస్తుందని, వైసిపికి అవగాహనలేకే పిపిపిపై విమర్శలు చేస్తున్నారని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. వైసిపి నాయకులు తప్పుడు భూటకపు మాటలతో ప్రజలను తప్పుతోవపట్టేంచుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఫీజుల పెంపు అనే మాట ఎక్కడారాదన్నారు. వైద్య విద్యలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానానికి లోబడి నిర్ణయించిన ఫీజులను మాత్రమే విద్యార్థులు చెల్లిస్తారని పేర్కొన్నారు. అందులో ఎ, బి, ఎస్ఆర్ కోటా కింద మూడు దశల్లోనే ఫీజులు నిర్ణయిస్తారని తెలిపారు. ఇందులో కొత్తగా పిపిపి విధానంలో మార్పు ఎంతమాత్రం రాదని అన్నారు. కళాశాలలు ఏర్పాటు చేశామని చెబుతున్న వైసిపి నాయకులు ఏ కళాశాలలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు అందుబాటులోనికి తెచ్చారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దుర్మార్గం

- మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు
- కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా శ్రీకాకుళంలో భారీ ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న వైసిపి శ్రేణులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

పేద, మధ్యతరగతి పిల్లలకు వైద్య విద్యనందించే మెడికల్ కళాశాలలను పిపిపి పద్ధతిలో ప్రైవేటీకరించడం దారుణమని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. వైసిపి చేపట్టిన కోటి సంతకాల ప్రతులను పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించే క్రమంలో భాగంగా శ్రీకాకుళం నగరంలోని టౌన్‌హాల్‌లో సోమవారం నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అసమానతలను ప్రోత్సహించేలా ప్రైవేట్‌కు మెడికల్ కళాశాలలను అప్పగిస్తోందని విమర్శించారు. ఇది రాజ్యాంగంలోని నిబంధనలు ఉల్లంఘించడమేనన్నారు. ప్రభుత్వం చేసే తప్పులను ఎత్తిచూపడం, సరిదిద్దుకునేలా చేయడం ప్రతిపక్ష బాధ్యత అని చెప్పారు. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా పనిచేయని ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన బాధ్యత ప్రధాన ప్రతిపక్షానికి ఉంటుందన్నారు. అందులో భాగంగా వైసిపి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అంశంపై సంతకాల రూపంలో ప్రజల అభిప్రాయాలను సేకరించి, ప్రభుత్వానికి నివేదించడం కోసమే కోటి సంతకాల ఉద్యమం చేపట్టిందని తెలిపారు. ప్రజాభిప్రాయానికి, రాజ్యాంగానికి విరుద్ధంగా పరిపాలన సాగిస్తే ఉద్యమాలే శరణ్యమవుతాయని స్పష్టం చేశారు.

కోటి సంతకాల ఉద్యమం సందర్భంగా నిర్వహించిన సమావేశం, ర్యాలీకి పెద్దఎత్తున ప్రజలు తరలిరావడం గొప్ప విజయమని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అభివర్ణించారు. ఇది ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు అని చెప్పారు. కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రజలు, పార్టీ శ్రేణులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. పోలీసులు అడ్డంకులు సృష్టించినా క్రమశిక్షణతో శాంతియుతంగా పోరాడిన తీరును అభినందించారు. కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకునే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. మెడికల్ కళాశాలలకు వ్యతిరేకంగా సేకరించిన కోటి సంతకాల పత్రాలను ఈనెల 18న గవర్నర్‌కు సమర్పించిన తర్వాత ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెంచుతామని స్పష్టం చేశారు.

ధర్మానను అడ్డుకున్న పోలీసులు

విస్తృతస్థాయి సమావేశం తర్వాత టౌన్‌హాల్ నుంచి పార్టీ శ్రేణులతో ర్యాలీగా వస్తున్న ధర్మానను పోలీసులు అడ్డుకున్నారు. పాతబస్టాండ్ సమీపంలోని రోడ్డుకు అడ్డంగా బారికేడ్లను పెట్టి నిలువరించే ప్రయత్నం చేశారు. పోలీసులకు, నాయకులకు కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. బారికేడ్లను పక్కకు తొలగించి ర్యాలీ కొనసాగించారు.

శ్రీకాకుళంలో భారీ ర్యాలీ

టౌన్‌హాల్‌లో సమావేశం అనంతరం వైసిపి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. టౌన్‌హాల్ నుంచి పాతబస్టాండ్, కళింగ రోడ్డు మీదుగా ఏడురోడ్ల కూడలికి చేరుకుని అక్కడ ర్యాలీ ముగించారు. సమావేశంలో ఎమ్మెల్సీలు నర్తు రామారావు, పాలవలస విక్రాంత్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, నాయకులు రెడ్డి శాంతి, పేరాడ తిలక్, ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు, ఎం.వి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ధర్మాన ప్రసాదరావును అడ్డుకున్న పోలీసులు

కలెక్టరేట్ వద్ద ఆత్మగౌరవ దీక్ష చేపడుతున్న సిఆర్ఎంటిలు

సిఆర్ఎంటిల ఆత్మగౌరవ దీక్ష

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఆర్ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరం ఆధ్వర్యాన సిఆర్ఎం ఉపాధ్యాయులు కలెక్టరేట్ వద్ద సోమవారం ఆత్మగౌరవ దీక్ష చేపట్టారు. నగరంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుంచి ప్రదర్శనగా కలెక్టరేట్‌కు చేరుకుని అక్కడ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిఆర్ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షులు పి.తవిటినాయుడు, ప్రధాన కార్యదర్శి బి.గిరిధర్, కోశాధికారి ఎన్.ఢిల్లీశ్వరరావు మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్‌లను ఎ, బి క్లస్టర్ ప్రతిపాదిత విధానాన్ని విరమించాలని డిమాండ్ చేశారు. 2016లో పిఎబి ఆమోదించిన వేతనాలను చెల్లిస్తున్నందున, పెరిగిన ధరలకు అనుగుణంగా సిఆర్ఎంటిల అర్హతల ఆధారంగా వేతనాలను పెంచాలన్నారు. ఎంటిఎస్ అమలు చేయాలని, డిఎస్‌సిలో వెయిటేజీ ఇవ్వాలని, ట్రావెలింగ్ అలవెన్స్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నోటిఫికేషన్ ద్వారా స్కూల్ అసిస్టెంట్ అర్హతలైన డిగ్రీ, బిఇడి.. టెట్ వంటి అర్హతలతో కలెక్టర్ అధ్యక్షతన గల జిల్లా ఎంపిక కమిటీ ద్వారా రోస్టర్ కమ్ రిజర్వేషన్, మెరిట్, ఇంటర్వ్యూ పద్ధతిలో 2011లో 4034 స్కూల్ కాంప్లెక్స్‌లో సిఆర్‌పిలులుగా ఎంపికైన 14 ఏళ్లుగా పాఠశాల విద్యాశాఖ సమగ్రశిక్షలో జిఒ నంబరు 65 ప్రకారం సిఆర్ఎంటిలుగా పనిచేస్తున్నామని చెప్పారు. సమగ్రశిక్ష పిఎబిలో ఆమోదించిన ప్రకారం 4034 స్కూల్ కాంప్లెక్స్‌ల్లో రాష్ట్ర ప్రభుత్వం సృష్టించిన పోస్టులను ఎ, బి క్లస్టర్ ప్రతిపాదిత విధానాన్ని విరమించాలని, లేకుంటే అందరినీ విలీనమైన క్లస్టర్‌లోనే కొనసాగించాలని కోరారు. సిఆర్ఎంటిల్లో నెలకొన్న అభద్రతా భావాన్ని తొలగించి, అందరికీ ఒకే విధమైన హోదాను, పనిని అప్పగించాలని డిమాండ్ చేశారు. పెరిగిన అధిక ధరలతో కుటుంబ పోషణ కష్టతరంగా ఉందని, తక్షణమే వేతనాలు పెంపుదల చేయాలని కోరారు. రిటైర్మెంట్ వయసు 62కి పెంచాలని, ఇతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు సంఘీభావం తెలిపారు. ధర్నా అనంతరం జెడ్‌పిలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె.రామకృష్ణ, డి.శ్రీనివాసరావు, టి.ప్రసాదరావు, పి.వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు వద్దు... జీవితం ముద్దు

ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - రణస్థలం, ఎచ్చెర్ల

మాదకద్రవ్యాలు వద్దు, జీవితం ముద్దు అని ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి అన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా విశాఖపట్నం రేంజ్ పరిధిలో ప్రారంభించిన 'అభ్యుదయం సైకిల్ యాత్ర' రణస్థలం మండలంలోని పైడిభీమవరం వద్దకు సోమవారం చేరుకుంది. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావుతో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. సైకిళ్లు తొక్కుతూ రామతీర్థం జంక్షన్ వద్ద జెడ్‌పి హైస్కూల్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు. రణస్థలం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎచ్చెర్ల మండలం చిలకపాలెంలోని శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో గంజాయి, మాదకద్రవ్యాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ర్యాలీ ప్రారంభానికి ముందు విద్యార్థుల ఫ్లాష్‌మాబ్, జానపద నృత్యాలు, తప్పెటగుళ్లు, స్కిట్‌లు, గంజాయి అనర్థాలపై పల్సర్ బైక్ రమణ పాడిన పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్థానిక ప్రజలు, విద్యార్థులు, ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు, కార్మికులు, ప్రజాప్రతినిధులు అడుగడుగునా ర్యాలీకి హర్షధ్వానాలు పలికారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ అభ్యుదయం సైకిల్ యాత్ర

పాయకరావుపేట నుంచి ప్రారంభమై ఇచ్ఛాపురం వరకు సాగుతుందని తెలిపారు. విశాఖపట్నం రేంజ్ పరిధిలో సుమారు వెయ్యి కిలోమీటర్లు, ఐదు జిల్లాల్లో 25 మంది పోలీస్ సిబ్బందితో ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసై తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. ఉన్నత లక్ష్యాలు సాధించుకునే అవకాశం మీ చేతుల్లోనే ఉందని తెలిపారు. గంజాయి సంబంధిత సమాచారం 1972 టోల్ ఫ్రీ నంబరుకు గానీ స్థానిక పోలీసులకు తెలియజేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిఎస్‌పి సిహెచ్.వివేకానంద, సిఐ ఎం.అవతారాం, ఎస్ఐ చిరంజీవి, డిసిఎంఎస్ చైర్మన్ అవినాష్, తహశీల్దార్ సనపల కిరణ్ కుమార్, ఎంపిడిఒ ఈశ్వరరావు, పోలీసు అధికారులు, ఈగల్ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపు ఉత్పత్తితో సమానం

ఇపిడిసిఎల్ ఎస్ఇ ఎన్.కృష్ణమూర్తి

శ్రీకాకుళం సిటీ: ఒక యూనిట్ విద్యుత్ పొదుపు రెండు యూనిట్ల విద్యుత్ ఉత్పత్తితో సమానమని ఇపిడిసిఎల్ ఎస్ఇ నాగిరెడ్డి కృష్ణమూర్తి అన్నారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా జిల్లా పరిషత్ నుంచి శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయం వరకు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు ఇంధన పొదుపు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ పొదుపు లక్ష్యంగా కృషి చేయాలని, విద్యుత్‌ను ఆదా చేయాలని పిలుపునిచ్చారు. విద్యుత్ పొదుపుపై పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోలార్ రూఫ్ టాప్స్‌ను అమర్చుకునేందుకు ముందుకు రావాలని కోరారు. పిఎం సూర్యఘర్ స్టాల్స్ ద్వారా సోలార్ విద్యుత్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సోలార్ రూఫ్ టాప్స్‌పై సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, ఇఇ టెక్నికల్ జి.సురేష్ కుమార్, ఇఇ పి.యోగేశ్వరరావు, డిఇఇ సిహెచ్.వెంకటేశ్వరరావు, ఎఇఇ జె.సురేష్ కుమార్, విద్యుత్ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఇపిడిసిఎల్ ఎస్ఇ కృష్ణమూర్తి

అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- టెక్కలి, శ్రీకాకుళం సిటీ

అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్, జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌లు సోమవారం అర్జీదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో డిప్యూటి కలెక్టర్ పద్మావతి, ప్రత్యేక అధికారి ఎం.వెంకటేశ్వరరావులు అర్జీదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలకు సంబంధించి వివిధ శాఖల అధికారులు 175 అర్జీలు స్వీకరించారు. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పవర్టీ-30, రెవెన్యూ 53, వ్యవసాయశాఖ 16, పంచాయతీరాజ్ 12, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 12, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ 7, ఎపిఇపిడిసియల్ 7, హౌసింగ్ 4, సర్వే అండ్ లాండ్ రికార్డులు 3, గ్రామీణాభివృద్ధి 3, కాంప్రెహెన్స్ అండ్ కో-ఆపరేటివ్ సొసైటీ, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్, స్కూల్ ఎడ్యుకేషన్, ఆర్‌డబ్ల్యుఎస్, పౌర సరఫరాలు, మౌలిక సదుపాయాలు, సమగ్ర శిక్ష, దేవదాయశాఖ, స్టాంపులు రిజిస్ట్రేషన్, పబ్లిక్ హెల్త్, తదితర శాఖలకు సంబంధించి ఒక్కొక్క అర్జీ చొప్పున స్వీకరించారు. అర్జీల స్వీకరణలో టెక్కలి ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి, డిఆర్‌డిఎ పీడీ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

టెక్కలి : అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి

అమరజీవి త్యాగం తెలుగు జాతికి చిరస్మరణీయం

ప్రజాశక్తి - కోటబొమ్మాళి, అరసవల్లి

భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, చివరకు ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా కోటబొమ్మాళి మండలం నిమ్మాడలోని క్యాంపు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి మంత్రి నివాళ్లర్పించారు. తెలుగు రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా త్యాగం చేసిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం ఆంధ్రుల ఐక్యతకు ప్రతీక అని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని పాత బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తితో కలిసి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అంటరానితనం నిర్మూలన, హరిజనుల ఆలయ ప్రవేశం వంటి సామాజిక సమస్యలపై ఆయన చేసిన పోరాటాలను ప్రస్తావించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.సాయి ప్రత్యూష, బిసి వెల్ఫేర్ అధికారి అనురాధ, తహశీల్దార్ గణపతిరావు, బిసి వెల్ఫేర్ సూపరింటెండెంట్ మమత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి అదనపు ఎస్‌పి పి.శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టెక్కలి డిఎస్‌పి డి.లక్ష్మణరావు, ఎఒ గోపీనాథ్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూ దోపిడీకి ప్రయత్నించి నీతులు చెప్తారా?

- మాజీ మంత్రి ధర్మాన వ్యాఖ్యలు హాస్యాస్పదం
- ఎమ్మెల్యే గొండు శంకర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

ల్యాండ్ టైటిల్ యాక్ట్ పేరుతో భూ దోపిడీకి ప్రయత్నించి ఇప్పుడు సుద్దులు చెప్తున్నారని ఎమ్మెల్యే గొండు శంకర్ మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుపై ధ్వజమెత్తారు. నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెవెన్యూ మంత్రిగా రెండు పర్యాయాలు పనిచేసి రైతుల భూ సమస్యలను పరిష్కరించకుండా మరింత సమస్యలను సృష్టించిన ధర్మాన, ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించడం హాస్యాస్పదమన్నారు. రీ సర్వే పేరుతో వేలాది ఎకరాల అసైన్ ల్యాండ్, డి పట్టా, కొన్ని జిరాయితీ భూములను సామాన్యుల నుంచి ఎవరు తీసుకున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వ భూ సర్వే పాపాలను సవరించడానికి టిడిపి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. రైతుల భూములను ఇష్టానుసారంగా పేర్లు మార్చి, నచ్చిన వారి పేరున ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో నేటికీ సమస్యలు పరిష్కారం కాక రైతులు పడుతున్న ఇబ్బందులు ధర్మానకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. గతంలో విశాఖపట్నం పరిసరాల్లో వేలాది ఎకరాలను 22-ఎ నుంచి తొలగించి తమ అనుచరుల ద్వారా ధర్మాన కొనుగోలు చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికీ భూముల కుంభకోణంపై విశాఖపట్నంలో సిట్ దర్యాప్తు కొనసాగుతుందని గుర్తు చేశారు. చుక్కల భూములు, లంక భూములు, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారం పేరుతో కొలగొట్టింది ఎవరో ప్రజలకు తెలుసునన్నారు. వైసిపి హయాంలో విచ్చలవిడిగా ఇసుకను కొల్లగొట్టి ఇసుక మాఫియా కోసం మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అన్న క్యాంటీన్ ద్వారా పేదల ఆకలి తీరుస్తుంటే పెత్తందారుల ప్రభుత్వం అనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వైసిపి చేసిన తప్పులకే ప్రజలు ఆ పార్టీకి 11 సీట్లకు పరిమితం చేశారని చెప్పారు. మెడికల్ కాలేజీలపై వైసిపి తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం పారదర్శకంగా పరిపాలన చేస్తుంటే విమర్శించడం తగదని, అనుభవం కలిగిన ధర్మాన అభివృద్ధికి సలహాలు, సూచనలు అందిస్తే తప్పకుండా స్వీకరిస్తామన్నారు.

IN THE HONOURABLE COURT OF THE CIVIL JUDGE (PRINCIPAL SENIOR DIVISON) AT SRIKAKULAM
IA 247/2025 IN O.S. 81/2016

Between:
Kari China Lakshmayya ......Petitioner/Plaintiff
And:
Kari Peda Lakshmayya & 8 others ......Respondents/Defendants
To,
R-9: Kari Seethamma, D/o late Palleti wife of (husband name not known), R/at Door 7-2-43, Srikurmam village, Gara Mandalam, Srikakulam District.

కోర్ట్ సమను నోటీసు

పై నెంబర్ దావాలో పై నెంబర్ IA:247/2025 మీరు (R-9) తొమ్మిదవ Respondent అయి ఉన్నారు. మీ పై ఎన్ని మార్లు కోర్ట్ సమన్లు జారి చేసియున్నను మీరు రెస్పాండ్ కానందున, కోర్ట్ వారి ఆర్డర్ మూలముగా మీరు **తేదీ 18-12-2025 న ఉ॥ 10-30 ని॥ లకు** స్వయముగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్ట్ వారి ఎదుట హాజరై, ఏవ్విధమయిన ఆక్షేపనలు వున్న ఎడల తెలియచేయగలరు. లేని యెడల మీ పరోక్షమున పై పిటిషన్/దావా తీర్మానము చేసి మీకు పరోక్షమున పై పిటిషన్/దావాలో కోర్ట్ వారు వ్యతిరేకముగా తీర్పు కాగలదని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

నూక శ్రీరామ మూర్తి
న్యాయవాది, శ్రీకాకుళం.

IN THE HONOURABLE COURT OF THE CIVIL JUDGE (PRINCIPAL SENIOR DIVISON) AT SRIKAKULAM
IA 248/2025 IN O.S. 81/2016

Between:
Kari China Lakshmayya ......Petitioner/Plaintiff
And:
Kari Peda Lakshmayya & 8 others ......Respondents/Defendants
To,
R-9: Kari Seethamma, D/o late Palleti wife of (husband name not known), R/at Door 7-2-43, Srikurmam village, Gara Mandalam, Srikakulam District.

కోర్ట్ సమను నోటీసు

పై నెంబర్ దావాలో పై నెంబర్ IA:248/2025 మీరు (R-9) తొమ్మిదవ Respondent అయి ఉన్నారు. మీ పై ఎన్ని మార్లు కోర్ట్ సమన్లు జారి చేసియున్నను మీరు రెస్పాండ్ కానందున, కోర్ట్ వారి ఆర్డర్ మూలముగా మీరు **తేదీ 18-12-2025 న ఉ॥ 10-30 ని॥ లకు** స్వయముగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్ట్ వారి ఎదుట హాజరై, ఏవ్విధమయిన ఆక్షేపనలు వున్న ఎడల తెలియచేయగలరు. లేని యెడల మీ పరోక్షమున పై పిటిషన్/దావా తీర్మానము చేసి మీకు పరోక్షమున పై పిటిషన్/దావాలో కోర్ట్ వారు వ్యతిరేకముగా తీర్పు కాగలదని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

నూక శ్రీరామ మూర్తి
న్యాయవాది, శ్రీకాకుళం.

IN THE HONOURABLE COURT OF THE CIVIL JUDGE (PRINCIPAL SENIOR DIVISON) AT SRIKAKULAM
IA 249/2025 IN O.S. 81/2016

Between:
Kari China Lakshmayya ......Petitioner/Plaintiff
And:
Kari Peda Lakshmayya & 8 others ......Respondents/Defendants
To,
R-9: Kari Seethamma, D/o late Palleti wife of (husband name not known), R/at Door 7-2-43, Srikurmam village, Gara Mandalam, Srikakulam District.

కోర్ట్ సమను నోటీసు

పై నెంబర్ దావాలో పై నెంబర్ IA:249/2025 మీరు (R-9) తొమ్మిదవ Respondent అయి ఉన్నారు. మీ పై ఎన్ని మార్లు కోర్ట్ సమన్లు జారి చేసియున్నను మీరు రెస్పాండ్ కానందున, కోర్ట్ వారి ఆర్డర్ మూలముగా మీరు **తేదీ 18-12-2025 న ఉ॥ 10-30 ని॥ లకు** స్వయముగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్ట్ వారి ఎదుట హాజరై, ఏవ్విధమయిన ఆక్షేపనలు వున్న ఎడల తెలియచేయగలరు. లేని యెడల మీ పరోక్షమున పై పిటిషన్/దావా తీర్మానము చేసి మీకు పరోక్షమున పై పిటిషన్/దావాలో కోర్ట్ వారు వ్యతిరేకముగా తీర్పు కాగలదని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

నూక శ్రీరామ మూర్తి
న్యాయవాది, శ్రీకాకుళం.

మహారాజశ్రీ పొందూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట వారి దివ్య సముఖమునకు.
EA. 46/2025 in EP.21/2025 in O.S.55/2015

ఆన్నెపు తవిటయ్య (డైడ్) వగైరాలు .....పిటీషనర్/DHRలు
కూటికుప్పల కాళిదాసు వగైరాలు. .....రెస్పాండెంట్/JDRలు
To,
R-4: పైడి సరస్వతి, భర్త, బాబూరావు 45 సం॥లు, హిందూ, గృహకృత్యములు. సా॥ కింతలి గ్రామం, పొందూరు మండలం, శ్రీకాకుళం జిల్లా.
R-5: పైడి పార్వతి, భర్త కామేష్ 40 సం॥లు, హిందూ -డిటో-
R-6: గెడ్డవలస పుష్ప, భర్త ప్రసాదరావు 35 సం॥ హిందూ, -డిటో-

పై నెంబరు అమలు దావాలో పిటీషనర్/DHRలు శ్రీ కోర్టు వారు యిచ్చిన ఆర్డర్ ప్రకారం పై నెంబరు అమలు పిటిషన్ షెడ్యూల్ యొక్క గోడను తొలగించమని అమలు పిటిషన్ దాఖలు చేయగా సదరు అమలు పిటిషన్ కోర్టులో పెండింగ్‌లో ఉంటుండగా 3వ JDR కాలము చేసినందున 3వ JDR కు మీరు అనగా 4 నుండి 6 రెస్పాండెంట్/JDRలు వారసులు అయినందున పై నెంబరు **అమలు తే 19-12-2025దిన పై కోర్టులో వాయిదా అయి ఉన్నది.** సదరు వాయిదా నాడు మీరు గాని మీ వకీలు గారి ద్వార గాని పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని యెడల మీ పరోక్ష మందు పై నెంబరు అమలు తీర్మాణించబడును.

// శ్రీ కోర్టు వారు ఆదేశాలు మేరకు //

తేదీ:16-12-2025, పొందూరు.
శ్రీ మెట్టు దామోదరరావు, న్యాయవాది, పొందూరు.

BEFORE THE HONOURABLE A.P STATE WAKF TRIBUNAL AT KURNOOL
O.S No. 40/2023

Between:
Shaw Gareeb Darvesh Takia, kaki veedhi of Patha Srikakulam represented by its Mutawalli Mohd. Baig @ Habeeb s/o late Dada Saheb, aged 75 years retired employee Mutawalli of Plaintiff institution R/o 12-9-51/B kaki veedhi Srikakulam. ......Plaintiff
And:
Noorjahan Beugum and another .....Defendants
To,
Noorjahan Beugum, W/o Late Shammi Khan aged 63 years house hold duties, R/o of Gunapalam, Kaki Street Srikakulam and town. Pincode 532001.

The Plaintiff filed the above suit against the defendants 1 and 2 praying the Honorable court to pass judgement and decree in favor of the plaintiff Takia and against the defendants showing the second defendant as proforma defendant a.) for declaration that the plaint schedule property belonged to the plaintiff Takia and for other reliefs.

The above suit is posted to the date of **02-01-2026 at 10.30 AM** for your appearance before the above Honorable Tribunal at Kurnool. You are therefore called upon to appear on the same date & time either in person or through Advocate failing which, you will be set ex-party and case will be decided in your absence based on the material available.

// BY ORDER OF A.P WAKF TRIBUNAL AT KURNOOL. //

PAGOTI MOHAN RAO
ADVOCATE FOR PLAINTIFF
SRIKAKULAM, CELL:7013 905580

BEFORE THE HONOURABLE A.P STATE WAKF TRIBUNAL AT KURNOOL
O.S No. 59/2023

Between:
Shaw Gareeb Darvesh Takia, kaki veedhi of Patha Srikakulam represented by its Mutawalli Mohd. Baig @ Habeeb s/o late Dada Saheb, aged 75 years retired employee Mutawalli of Plaintiff institution R/o 12-9-51/B kaki veedhi Srikakulam. .....Plaintiffs
And:
1. Kareem Baig alias Baba (died)
2. A.P. State WAKF board represented by its Chief Executive Officer, (proforma defendant) and four others .....Defendants

To,
D-3: Dilshad Begum, W/o late Kareem Baig @ Baba, aged 65 years, R/o at Kaki veedhi, Srikakulam town and district. Pin 532001
D-4: Muntaz Begum, D/o late Kareem Baig @ Baba, aged 45 years, R/o at rest do. Pin 532001
D-6: Zakir Ali Baig @ Intiayaz, S/o Late Kareem Baig @ baba, aged 40 years, Ro at Kaki Veedhi, Srikakulam town and district. Pin 532001..

The Plaintiff filed the above suit against the defendants praying the Honorable court to pass judgement and decree in favor of the plaintiff against the defendants for recovery of possession of the suit schedule property, for mandatory injuction etc. reliefs and the same is posted to 02-01-2026 for appearance of D3 to D6.

The above suit is posted to the date of **02-01-2026 at 10.30 AM** for your appearance before the above Honorable Tribunal at Kurnool. You are therefore called upon to appear on the same date & time either in person or through Advocate failing which, you will be set ex-party and case will be decided in your absence based on the material available.

// BY ORDER OF A.P WAKF TRIBUNAL AT KURNOOL. //

PAGOTI MOHAN RAO
ADVOCATE FOR PLAINTIFF
SRIKAKULAM, CELL:7013 905580.

BEFORE THE HONOURABLE A.P STATE WAKF TRIBUNAL AT KURNOOL
1). I.A: 93/24 IN O.S: 2/2023 (DC)
2). I.A: 92/24 IN O.S: 2/2023(Implead LRs)
3). I.A: 94/24 IN O.S: 2/2023(Abatement)

Between:
Shaw Gareet Darvesh Takia, kakiveedhi of patha Srikakulam rep by its Mutawalli Mohd.Baig @ Habeeb s/o late Dada Saheb & another ...Petitioners/Plaintiffs
And:
Baratam Neelakanteswamy (died) and others .....Respondents/Defendants

To,
R-4: Baratam Venkata Ramana Murthy, S/o late Narayana Rao, aged 66 years, R/o Departmental Stores (Damayanthi) opp to Old Petrol Bunk. GT Road, Srikakulam PC No. 532 001
R-5: Baratam Kasiviswanadham (died)
R-7: Baratam Jagannadha Rao @ Janardhana Rao, S/o Vykunta Rao, aged 71 years, R/o Door No. 11-473, GT Road, Srikakulam-532001
R-12: Baratam Lakshmana Rao, S/o late Neelakanta Swamy aged 61 years, R/o door No. 11-4-74, GT Road, Srikakulam-532001.
R-13: Baratam Nageswara Rao, S/o Venkata Rao aged 67 years, Business R/o chowk Bazar, Gorle Veedhi, Srikakulam. -rest do-
R-14: Baratam Ramesh, S/o -do- aged 64 years, rest-do-
R-16: Baratam Naga Kumar, S/o late Appanna @Sree Ramulu aged 62 years, Business R/o Nehru Road, rest-do-
R-17: Baratam Suresh Kumar, S/o -do- aged 57 years, rest-do-
R-18: Baratam Tirumala Kumar, S/o -do- aged 56 years, rest-do-
R-19: Baratam Bramamba, W/o late Viswanadham, aged 72 years, R/o chowk bazar, Srikakulam rest-do-
R-20: Baratam Jagadeesh, S/o -do- aged 52 years, rest-do-
R-21: Baratam Sankar, S/o -do- aged42 years, rest-do-
R-22: Andhavarapu Uma, W/o Anand aged 49 years, household duties, rest-do-
R-23: Vysyaraju Sharmila, W/o Nageswara Rao aged 47 years, Household duties, rest-do-

The 1st Petitioner filed the above I.As Under Order 5 of limitation Act, under Order 22 Rule(7) CPC and Under Order 22 Rule(4) CPC and they are posted to **02-01-2026 at 10.30 AM.,** for your appearance before the above Honourable Tribunal at Kurnool All of you are therefore called upon to appear on the same date & time either in person or through Advocate failing which, all of you will be set ex-parte and case will be decided in your absence based on the material available.

// BY ORDER OF A.P WAKF TRIBUNAL AT KURNOOL. //

PAGOTI MOHAN RAO
ADVOCATE FOR PLAINTIFF
SRIKAKULAM, CELL:7013 905580.

సమస్యలు తెలుసుకుంటున్న ఎస్‌పి మహేశ్వరరెడ్డి

బాధితులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి, అదనపు ఎస్‌పి పి.శ్రీనివాసరావు 46 మంది ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకొని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదుదారుల అర్జీలు, వాటి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్‌కాల్ ద్వారా తెలియపరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. వృద్ధులు, వికలాంగ అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు నిర్ణీత సమయంలో జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఆదేశించారు.

విద్యార్థులను అభినందిస్తున్న విసి రజని

మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

ఇటీవల జరిగిన వేర్వేరు పోటీల్లో డా. బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ఈ విభాగానికి చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థిని సాధు రమ్యశ్రీ విశాఖలో జరిగిన జాతీయ కరాటే ఛాంపియన్ షిప్-2025 పోటీలో బంగారు పతకాన్ని సాధించింది. ఒకినవా స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఈ పోటీలను నిర్వహించింది. శ్రీకాకుళం మండలం అరసవల్లి ఈమె స్వగ్రామం. అదేవిధంగా విజయవాడలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఎపిలో ఈ విభాగానికి చెందిన మూడో ఏడాది విద్యార్థి ముకునాల గోవిందరెడ్డి, బెస్ట్ పోస్టర్ డిజైనర్‌గా అవార్డు అందుకున్నారు. ఈ పోటీలను ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ నిర్వహించింది. ఎచ్చెర్ల మండలం కుప్పిలి ఈయన స్వస్థలం. వీరు తమ ప్రతిభ ద్వారా వర్సిటీ ప్రతిష్టను పెంచినందుకు వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని, వీరిని సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం సమన్వయకర్త డా. ఎన్.మధులత పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును ప్రారంభిస్తున్న విప్ అశోక్

ప్రతి గింజా కొనుగోలు చేస్తాం

ప్రజాశక్తి - కవిటి

రైతు పండించిన ప్రతిగింజా కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయం వద్ద సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి రైతులకు అన్ని విధాల అండగా ఉంటుందని అన్నారు. ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే రైతులకు డబ్బులు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ తేమ శాతం సక్రమంగా ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ మురళీమోహన్, పిఎసిఎస్ అధ్యక్షుడు ఎర్ర బాసుదేవ్ ప్రధాన్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చినబాబు, ఎఎంసి చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, టిడిపి మండల అధ్యక్షుడు పొందర కృష్ణారావు, నాయకులు బెందాళం రమేష్, శ్రీనివాస్ రౌళో, తిరుమలకుమార్, బాసుదేవ్ రౌళో, సంతోష్ పట్నాయక్, పుల్లట సంతోష్, ఎఒ పిరియా శ్రీదేవి, వివిఒలు, ఎఎస్‌లు, పిఎసిఎస్ సిఇఒ, బెందాళం కార్యకర్తలు పాల్గొన్నారు.

వివోఎల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - పలాస

శ్రావణ్‌కుమార్

వివోఎల న్యాయపరమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ల శ్రావణ్ కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం విలేకరులతో మాట్లాడారు. వివోఎలకు ఉదయం 10 నుంచి 10.30 గంటల లోపు, సాయంత్రం ఐదు నుంచి 6.30 గంటల వరకు సచివాలయంలో హాజరు తప్పనిసరిగా వేయాలని నిబంధన ఉంచని అన్నారు. వివోఎలు వివిధ గ్రామాల్లోకి వెళ్లి మళ్లీ సచివాలయానికి వచ్చి హాజరు వేయడం ఇబ్బందిగా ఉంటుందన్నారు. విధుల నుండే హాజరు వేసుకునే విధంగా అవకాశాలు కల్పించాలన్నారు. అర్హులందరికీ ఉద్యోగోన్నతులు కల్పించాలని కోరారు.

ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యంగా పనిచేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం, శ్రీకాకుళం జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో మండలంలోని ఎస్.ఎం.పురం, ఎచ్చెర్ల గ్రామాల్లో సోమవారం నుంచి వారం రోజుల ప్రత్యేక సేవా శిబిరాలను ప్రారంభించారు. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ రహిత సమాజం దిశగా, ప్రజల్లో చైతన్యాన్ని తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు చౌదరి ధనలక్ష్మి, స్థానిక ఎంపిడిఒ, డైరెక్టర్ ప్రొఫెసర్ కెవిజీడి బాలాజీ, ఎఒ, ముని రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ బృందం వారం రోజుల ప్రత్యేక శిబిరాల్లో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ర్యాలీలు, మొక్కలు నాటడం, డిజిటల్ లిటరసీ, ఆరోగ్యం, పారిశుధ్యం వంటి అంశాలపై ప్రణాళికాబద్ధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. సమావేశంలో డీన్ డాక్టర్ శివరామకృష్ణ, ఎఫ్ఒ డాక్టర్ వాసు, వెల్ఫేర్ డీన్ గేదెల రవి, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ డా.పెద్దింటి ముకుందరావు, పిఒలు డా.ఎం.సింహాచలం, డా.బి.శ్రీధర్, సర్పంచ్‌లు, కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ట్రిపుల్ ఐటి డైరెక్టర్ బాలాజీ

మహాసభలు జయప్రదం చేయాలి

ఆమదాలవలస : సిఐటియు జెండాను ఎగురవేస్తున్న నాగమణి

శ్రీకాకుళం సిటీ : ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

రణస్థలం : జెండా ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

శ్రీకాకుళం సిటీ : జెండా ఎగురవేస్తున్న సిఐటియు నాయకులు

సోంపేట : సిఐటియు జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - రణస్థలం

డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో ఐదురోజుల పాటు జరిగే సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ అమ్మన్నాయుడు పిలుపునిచ్చారు. జనవరి 4న విశాఖపట్నం ఆర్‌కె బీచ్ వద్ద జరిగే భారీ బహిరంగ సభలో కార్మికవర్గం పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా పైడిభీమవరం డాక్టర్ రెడ్డీస్ పరిశ్రమ వద్ద, శ్యాంపిస్టన్స్ ప్లాంట్-2 పరిశ్రమ వద్ద, ఎపిటోరియా పరిశ్రమ, సిఐటియు కార్యాలయం, రణస్థలంలో జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కోటిమంది సభ్యులున్న అతిపెద్ద కార్మిక సంఘం సిఐటియు అని, ఐక్యత పోరాటం నినాదంతో కార్మిక హక్కులు కొరకు నిరంతరం పోరాతుందన్నారు. కార్పొరేట్లకు మేలు చేసేందుకు, కార్మికవర్గం హక్కులను హరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని, ఈ విధానాలకు వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించడంలో సిఐటియు అగ్రభాగాన నిలిచిందన్నారు. దేశంలో వివిధ రంగాల కార్మికులను, సంఘాలను ఐక్యం చేసి బలమైన కార్మిక వర్గ పోరాటాలను నిర్మించేందుకు ఈ మహాసభలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెలమల రమణ, జల్లు రమణ, బి.సురేష్, పి.రామకృష్ణ, ఎం.రామునాయుడు, ఎన్.చంద్రబాబు, మహాలక్ష్మి నాయుడు, ఎం.నర్సింహులు, రమణ పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎన్‌ఎసిఎల్ ఇండస్ట్రీస్ పరిశ్రమ వద్ద యూనియన్ అధ్యక్షులు అంబటి. సత్యనారాయణ, ఎచ్చెర్ల మండల కేంద్రంలో ఎపిబిసిఎల్ హమాలీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.బంగార్రాజు సిఐటియు జెండాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాగార్జున అగ్రికం స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అంబటి సత్యనారాయణ, అగ్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు లింగాల నాగార్జున, అగ్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు లింగాల.రామప్పుడు, నాయకులు తమ్మినేని రవికుమార్, కేదారేశ్వరరావు, చిరంజీవి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆమదాలవలస / సరుబుజ్జిలి: మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి అన్నారు. పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రం వద్ద, సరుబుజ్జిలి మండల కేంద్రంలో, శ్రీకాకుళం రూరల్ మండలం రాగోలు వద్ద నున్న పరిశోధనా కేంద్రం వద్ద ఆమె సిఐటియు జెండాను ఎగురవేశారు. సిఐటియు సరు బుజ్జిలి మండల అధ్యక్షుడు అదపాక రాజు, రామస్వామి, చిట్టి బాబు, సునీత, శ్రీనివాసరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం సిటీ: గార మండల కేంద్రంలో సిఐటియు జెండా ఆవిష్కరణ సందర్భంగా విశాఖపట్నంలో జరుగు సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు అల్లు మహాలక్ష్మి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జల్లు కాంచన, బి.రమణమ్మ, ఎన్.గీతాబాల, పి.రమణమ్మ, కె.అప్పన్నమ్మ, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. అలాగే విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ 'వాడవాడల ఎగరాలి ఎర్రజండా' కార్యక్రమం నగరంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో డైమండ్ పార్కు వద్ద సిఐటియు సీనియర్ నాయకులు బి.కృష్ణమూర్తి, న్యూకాలనీలో ఎం.ఆదినారాయణమూర్తి, మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ఎన్.బలరాం, రిమ్స్ వద్ద కె.రవి, సిఐటియు జండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.ప్రకాశరావు, వివిధ సంఘాల నాయకులు బి.చిన్నారావు, అప్పు, అప్పలరాజు, మల్లేష్, గణేష్, చిట్టి, జనా, జ్యోతి ప్రసాద్, కుమారి, సావిత్రి, కృష్ణవేణి, రాజేశ్వరి, పాల్గొన్నారు.

పొందూరు: అఖిల భారత మహాసభలు జయప్రదం కావాలని కోరుతూ పొందూరులో సిఐటియు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బూర్జ: ఆశ, అంగన్వాడీ, స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలను అందజేయాలని సిఐటియు కార్మిక సంఘం నాయకులు కంట అప్పలనాయుడు రాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలతో ధర్నా నిర్వహించారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు కల్పించాలని సిఐటియు జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు రాధిక, అన్నపూర్ణ, రాజులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పలాస : విశాఖపట్నంలో ఈ నెల 31 నుంచి నిర్వహించనున్న సిఐటియు అఖిలభారత మహాసభలు విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి పిలుపునిచ్చారు. మండలంలోని పలుచోట్ల సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు, అనుబంధ కార్మిక సంఘాల ప్రతినిధులు ఎం.లావణ్య, జి.జ్యోతి, ఎన్.ఢిల్లేశ్వరి, కె.సుహాసిని, సబితాపాత్రో, పి.మీనాజ్యోతి మహంతి, కె.ఆనంద్, కె.సురేష్, అప్పారావు, టోక్క శ్రీనివాసరావు, రోకల్ల జోగారావు, కామిటి గోవింద్, ఉర్నాన మోహన్, టి.బాలరాజు పాల్గొన్నారు.

మందస : స్థానిక సిద్దూరు రైస్ మిల్లు కూడలి వద్ద సిఐటియు జెండాని సిఐటియు జిల్లా కార్యదర్శి కనమట కేశవరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీర్ పి.దేవేంద్ర, ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోహనరావు, మండల నాయకులు ఎం.ధర్మారావు, పాపారావు, గణేష్, కృష్ణ, లచ్చయ్య, ఆర్.ఏకాశి పాల్గొన్నారు.

సోంపేట : మండలంలోని మామిడిపల్లిలో సిఐటియు జెండాను సిపిఎం నాయకులు పాతిన కృష్ణమూర్తి మాస్టారు, జుత్తు సింహాచలం, మర్రి లోకనాథం మాస్టారు, తెప్పల పాపారావు, పాతిన ముకుందరావు, తాళభద్ర రామారావు, కర్రి సింహాచలం, తాళ్లభద్ర హేమావతి, పాతిన బాలేశ్వరి, తామాడ లీలారాణి పాల్గొన్నారు.

కొత్తూరు : కొత్తూరులోని సిఐటియు జెండాను సిఐటియు మండల కన్వీనర్ పనస రమేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాలు నాయకులు సిర్ల ప్రసాద్, నిమ్మక అప్పన్న, ఎస్.గైరమ్మ, నిర్మల, సుధ, రమేష్, సింహాచలం, శంకర్, ఆనంద్, రాము, లక్ష్మి పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విరమించుకోవాలి

ప్రజాశక్తి - ఆమదాలవలస

కూటమి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి నాయకులతో కలిసి పట్టణంలోని వైసిపి కార్యాలయం నుంచి ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద నున్న వైఎస్ఆర్ విగ్రహం వరకు పాదయాత్రగా వెళ్లి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అక్కడి నుంచి ద్విచక్ర వాహనాలతో జిల్లా కేంద్రానికి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేసి పేదల నోట్లో మట్టి కొట్టాలని చూస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం

ఆమదాలవలస : వైఎస్ఆర్ విగ్రహానికి నివాళ్లర్పిస్తున్న రవికుమార్ తదితరులు

జగన్మోహన్ రెడ్డి హయాంలోనే జరిగిందన్నారు. చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లిన వాహనాలను మండలంలోని కొత్త రోడ్డు జంక్షన్ వద్ద ఆమదాలవలస, కొత్తూరు సిఐలు పి.సత్యనారాయణ, చింతాడ ప్రసాదరావు ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీకి ఎటువంటి అనుమతులు లేవని ముందుకు వెళ్లేందుకు నిరాకరించారు. దీంతో శ్రీకాకుళం, ఆమదాలవలస ప్రధాన రహదారిలో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి ట్రాఫిక్‌కు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. దీంతో కొద్దిసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. కొద్దిసేపటి తర్వాత పోలీసు అధికారులు పది ద్విచక్ర వాహనాల చొప్పున శ్రీకాకుళం పట్టణంలోకి విడిచిపెట్టడంతో వాహనాల రద్దీ తగ్గింది. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

కార్యక్రమంలో వైసిపి నాయకులు బెండి గోవిందరావు, గురుగుబెల్లి శ్రీనివాసరావు, ఖండాపు గోవిందరావు, సురవరపు నాగేశ్వరరావు, బద్రి రామారావు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నరసన్నపేట: శ్రీకాకుళంలో నిర్వహించిన కోటి సంతకాల విజయోత్సవ సభకు వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీనికి నిరసనగా పోలాకి జెడ్‌పిటిసి ధర్మాన కృష్ణచైతన్య ఆధ్వర్యాన వైసిపి నాయకులు సోమవారం పైడితల్లి ఆలయం కూడలి వద్ద బైక్ ర్యాలీ నిర్వహించారు.

నిందితుడిని ప్రవేశపెట్టిన పోలీసులు

దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి అరెస్టు

పొందూరు: పట్టణంలోని గాంధీనగర్-1, 2 వీధుల్లో ఈనెల 4వ తేదీ రాత్రి మూడు ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడిన విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండల జరజాపుపేటకు చెందిన అవనాపు అప్పలస్వామిని ఆదివారం రాత్రి పట్టుకున్నట్లు ఎస్ఐ వి.సత్యనారాయణ తెలిపారు. పొందూరు బస్టాండ్‌లో ఆదివారం రాత్రి అనుమానాస్పదంగా తిరుగుతున్న అప్పలస్వామిని పట్టుకుని విచారించగా దొంగతనానికి వచ్చానని, అలాగే గాంధీనగర్-1,2 వీధుల్లోని జరిగిన దొంగతనాలను తానే చేసినట్లు అంగీకరించినట్లు పేర్కొన్నారు. దొంగతనాలకు సంబంధించి బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసిన రెండు కేసులకు సంబంధించి అరతులం బంగారం, 37 తులాల వెండిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. చోరీకి పాల్పడిన వ్యక్తిని పొందూరు కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

పలాస : శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శిరీష

ప్రభుత్వ విద్యకు పెద్దపీట

ప్రజాశక్తి - పలాస

కూటమి ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తున్నామని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనే ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మండలంలోని బ్రాహ్మణతర్ల ఉన్నత పాఠశాలలో రూ.69.30 లక్షల వ్యయంతో నిర్మించిన పాఠశాల అదనపు భవనాలకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. గ్రేడ్ సి, డి లో విద్యార్థులు, చదువులో వెనుకబాటు తనం నుంచి ముందుకు తీసుకు వచ్చేందుకు ప్రత్యేకంగా ఉపాధ్యాయులను నియమించామన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పి.విఠల్‌రావు, కుత్తుం లక్ష్మణ్‌కుమార్, దువ్వాడ సంతోష్ కుమార్, వడ్డి యాదగిరి ఆళ్ల కృష్ణారావు, ఆర్.సుధాకర్, ఆళ్ల వెంకటరావు, బమ్మిడి ఆనందరావు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

అలాగే మున్సిపాలిటీ పరిధి శివాజీ నగర్ కాలనీలో రూ.5.50 లక్షల నిధులతో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, కమిషనర్ ఇ.శ్రీనివాసులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

లైబ్రరీ భవనం ప్రారంభం

మందస: మండలంలోని హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన లైబ్రరీ భవనాన్ని ఎమ్మెల్యే గౌతు శిరీష సోమవారం ప్రారంభించారు. ఈ భవన నిర్మాణానికి రూ.23 లక్షలు మంజూరయ్యాయని, త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం ప్రజాదర్బార్‌లో వచ్చిన ఫిర్యాదులపై అధికారులతో చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు భావన దుర్యోధన, శాలిని మాధవ్, లబ్బ రుద్రయ్య, దాసరి తాతారావు, తమరియా భాస్కరరావు, గున్నయ్య, జోగారావు, కనగల్ తేజ్, సింగుపురం వెంకటరావు, సర్పంచ్ పురుషోత్తం, ఎంపిటిసి ఆనల అప్పన్న పాల్గొన్నారు.

మాకివలస పిహెచ్‌సి తనిఖీ

నరసన్నపేట : మండలంలో మాకివలస గ్రామ వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచించారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో శిమ్మ చంద్రశేఖర్, యళ్ల వేణుగోపాల్, వైద్యులు పి.శిరీష, జె.విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఇఒలు

శతశాతం ఫలితాల సాధనకు కృషి

మెళియాపుట్టి: పదో తరగతికి వంద రోజులు ప్రణాళిక కచ్చితంగా అమలు చేయాలని ఎంఇఒలు ఎస్.దేవందరరావు, ఎం.పద్మనాభరావు స్పష్టం చేశారు. నడసంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులతో సోమవారం మాట్లాడారు. శత శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. జీవశాస్త్రం బోధించడానికి విద్యా వాలంటీర్ నియమించుకోవాలని విద్యా కమిటీ చైర్మన్ సుశీలతో మాట్లాడారు. తద్వారా అధిక మార్కులు సంపాదించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం భాస్కర మిశ్రా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఐతమ్' అధ్యాపకులకు శిక్షణ

టెక్కలి రూరల్: టెక్కలి ఐతమ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ ఇసిఇ విభాగం ఆధ్వర్యాన 'నెక్స్ట్ జనరేషన్ స్మార్ట్ హెల్త్‌కేర్ సిస్టమ్స్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్' అంశంపై ఆరు రోజుల పాటు ఆన్‌లైన్ అధ్యాపక అభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన బోధన, పరిశోధన దిశగా అధ్యాపకులను సన్నద్ధం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో విప్లవాత్మక మార్పులకు దోహదపడుతున్న కృత్రిమ మేధస్సు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్. వంటి అత్యాధునిక సాంకేతికతలపై లోతైన అవగాహనతో పాటు ప్రాయోగిక శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో దేశ, విదేశాలకు చెందిన సాంకేతిక నిపుణులు పాల్గొని ఉపన్యాసాలు ఇస్తారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చెక్కీలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

విద్యార్థుల ఆరోగ్యానికి పౌష్టికాహారం

ప్రజాశక్తి - ఆమదాలవలస

విద్యార్థుల ఆరోగ్యానికి పౌష్టికాహారం అత్యంత కీలకమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని లక్ష్మీనగర్ మున్సిపల్ హైస్కూల్‌లో అక్షయపాత్ర సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉదయపు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే చదువులో మంచి ప్రతిభ కనబరచగలరని, పౌష్టికాహారం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు శారీరక మానసిక వికాసం సాధ్యమవుతుందన్నారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వంతో పాటు అక్షయపాత్ర వంటి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇటువంటి పౌష్టికాహార కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్‌లో మరిన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమాలను విస్తరించాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పి.వి రమణమ్మ, అక్షయపాత్ర సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల దుకాణ సముదాయం ప్రారంభం

పురపాలక సంఘం పరిధిలో రూ.39.65 లక్షల వ్యయంతో నిర్మించిన కూరగాయల దుకాణ సముదాయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతులు పండించిన కూరగాయలను నేరుగా మార్కెట్‌లో విక్రయించుకునేందుకు ఈ కూరగాయల దుకాణ సముదాయం ఎంతో దోహదపడుతుందన్నారు. మధ్యవర్తులు లేకుండా రైతులకు న్యాయమైన ధరలు లభించడమే కాకుండా పట్టణ ప్రజలకు తాజా కూరగాయలు సులభంగా అందుబాటులోకి వస్తాయని అన్నారు. రైతుల ఆర్థికాభివృద్దే లక్ష్యంగా ఇటువంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి అవసరమన్నారు. భవిష్యత్‌లో రైతులు, వ్యాపారులు వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మొదలవలస రమేష్, డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీత, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

షేక్ షాబ్జీ ఆశయాలను కొనసాగిద్దాం

శ్రీకాకుళం సిటీ : చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

టెక్కలి : చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు, ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ షాబ్జీ రెండవ వర్ధంతిని స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. షాబ్జి చిత్రపటానికి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాబ్జి ఆశయాలను కొనసాగించడం, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా పనిచేశారని, ఉపాధ్యాయ ఉద్యమానికి అంకితమైన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శ్రీరామ్ మూర్తి, జిల్లా కోశాధికారి పి.సూర్య ప్రకాషరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, యుటిఎఫ్ సీనియర్ నాయకులు గొంటి గిరిధర్, జిల్లా కార్యదర్శి హెచ్ అన్నాజీరావు, బి.రవికుమార్, జి.సురేష్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.ఉమాభాస్కర్, జిల్లా నాయకులు ఎల్.కోదండరామయ్య, ఆర్.త్రినాధరావు, అర్జున్, వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి : మాజీ ఎమ్మెల్సీ కీర్తిశేషులు షేక్ షాబ్జి ఆలయాలను కొనసాగిద్దామని యుటిఎఫ్ నాయకులు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో షేక్ షాబ్జి రెండో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సోమవారం పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఉద్యమాల ద్వారానే ఉపాధ్యాయుల హక్కుల్ని సాధించుకోవచ్చునని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు డొంకాన పాపారావు, డి.లక్ష్మీనారాయణ, జిల్లా సంయుక్త కార్యదర్శి బాలక శంకరరావు, రాష్ట్ర కౌన్సిలర్ కురమాన దాలయ్య, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు, సీనియర్ నాయకులు పాలవలస ధర్మారావు, తమ్మినేని వైకుంఠరావు, రోణంకి విజయ్‌కుమార్ పడాల గణపతి, మోహనరావు పాల్గొన్నారు.

భజన గురువు మృతి

ప్రజాశక్తి - రణస్థలం

మండల కేంద్రం, జె.ఆర్.పురం పంచాయతీ, వెంకటేశ్వరా కాలనీకి చెందిన జె.ఆర్.పురం భజన మండలి గురువు, రిటైర్డ్ ఆర్‌టిసి డ్రైవర్ గంగి గోపి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఈ ప్రాంతంలో ఎవరు మృతి చెందినా స్వచ్ఛందంగా తన భజన మండలి సభ్యులను తన సొంత ఖర్చులతో తీసుకుని వెళ్లి భజనలు చేసేవారు. ఈవిధంగా గోపి ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. అలాగే శ్రీకాకుళం ఆర్‌టిసి డిపోలో ఎక్కువ కాలం పనిచేసి కళింగపట్నం రూట్‌లోనే సర్వీసు పూర్తి చేయడంతో ఆప్రాంతంలో డ్రైవర్ గోపి అంటే తెలియని వారుండరు. ఈయనకు భార్య, కుమారుడు ఉన్నారు. కుమారుడు గంగి నాగరాజు రణస్థలం సాక్షి రిపోర్టర్‌గా పని చేస్తున్నారు.

ట్రాక్టర్ ఢీకొని మేకలు మృతి

పర్లాకిమిడి: గజపతి జిల్లా పర్లాకిమిడి పట్టణానికి సమీపంలో ఉన్న పవర్ స్టేషన్ వద్ద కాశీనగర్ సమితి సీతపూర్ పంచాయతీ పరశురాంపురానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మంచు కారణంగా చూడలేని స్థితిలో మేకలు, గొర్రెల మందను తొక్కించాడు. ఈ ప్రమాదంలో రెండు మేకలు మృతి చెందగా, ఏడు గొర్రెలకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకొన్న యాదవ సంఘం అధ్యక్షులు అంకబోయిన కులవర్ధన్ యాదవ్, పెద్దలు వొంగు దవిలి పరామర్శించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ వేకువజామున మంచు తీవ్రంగా కురుస్తుందని, అందుకు వెలుతురు ఉన్నప్పుడే మందలను నడిపించాలని సూచించారు.

శంకర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

రెడ్డిక వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్‌గా కొండా శంకర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలో శంకర్‌రెడ్డి రెడ్డిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి.ఉమాదేవి, ఎపి గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, కళింగ కోమటి, కళింగ వైశ్య చైర్మన్ బోయిన గోవిందరాజులు, ఉత్తరాంధ్ర జిల్లాల కో-ఆర్డినేటర్ కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రెడ్డిక వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా తమ సామాజిక తరగతికి అన్ని విధాలుగా న్యాయం జరిగేలా కృషి చేస్తానని అన్నారు. అనంతరం చైర్మన్‌కి పలువురు అభినందించారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న శంకర్‌రెడ్డి

ఎమ్మెల్యే ఎన్ఈఆర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నాగబాబు

గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు

ప్రజాశక్తి - లావేరు

గ్రామస్థాయి నుంచి జనసేన బలోపేతానికి జన సైనికులు, వీర మహిళలు కష్టపడి పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు అన్నారు. లావేరులోని జనసేన కార్యాలయంలో ఎచ్చెర్ల నియోజకవర్గంలోని పంచాయతీ స్థాయి నాయకులు, కార్యకర్తలతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వాల నమోదులో పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంగా పనిచేయాలన్నారు. కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని, వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ప్రతి నెలా లావేరులోని పార్టీ కార్యాలయంలో ఉంటూ కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయఢంకా మోగించేందుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ విశ్వక్‌సేన్, జిల్లా కార్యదర్శి వడ్డాది శ్రీనివాసరావు, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు బస్వా గోవిందరెడ్డి, బి.దుర్గారావు, కె.రాజేష్, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నాగబాబును కలిసిన ఎన్ఈఆర్

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబును ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు స్థానిక జనసేన కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అంతకుముందు నాగబాబు రణస్థలం మండలంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఈశ్వరరావును కలిశారు. ఎమ్మెల్యే ఈశ్వరరావు, బంటుపల్లి సర్పంచ్ రజని, కుమారుడు ఎన్.తేజబాబు నాగబాబును స్వాగతించారు. నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. అవసరమైన నిధుల మంజూరు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి సురేష్, ఎఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, రణస్థలం సర్పంచ్ పిన్నింటి బానోజీనాయుడు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రి పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం తగదు

ఆమదాలవలస : ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్యసేవలు అందించాల్సిన వైద్యశాఖ ఉన్నత అధికారులు నిర్లక్ష్యం వహించడంపై ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో నిర్మాణం చేపట్టనున్న వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రి స్థల పరిశీలన చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో సుమారు రూ.5.50 కోట్లు మంజూరు జరిగినప్పటికీ ప్రక్రియలో ఎటువంటి పనులు చేపట్టకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పట్టణానికి సుదూర ప్రాంతంలో ఉన్న 30 పడకల ఆస్పత్రి సేవలు పొందడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజారోగ్య సమస్య పరిష్కారానికి, పట్టణంలో అందరికీ అందుబాటులో వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య శాఖ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి వంద పడకల ఆస్పత్రి నిర్మాణాల నిధులకు మంజూరు ఉత్తర్వులు ఇవ్వటానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్య, మున్సిపల్ శాఖ అధికారులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు. నాయకులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు జీవితం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి- అరసవల్లి

అమరజీవి పొట్టి శ్రీరాములని, ఆయన జీవితం దేశానికే స్ఫూర్తిదాయకమని, ఎమ్మెల్యే గొండు.శంకర్ అన్నారు. స్థానిక పొట్టి శ్రీరాములు కూడలి వద్ద, పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించి మాట్లాడుతూ ఆయన త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రమన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి, దానికోసం ప్రాణాలర్పించారని, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన చేసిన పోరాటం వర్ణితారాహిత్యమన్నారు. గాంధీజీ ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన వ్యక్తన్నారు. కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు పాండ్రంకి శంకర్, కొర్ను ప్రతాప్, తంగుడు చంద్రశేఖర్, బుర్రి మధు, నగర మహిళా అధ్యక్షులు మాధవి, ప్రధాని విజయరాం, మైలపిల్లి నర్సింమూర్తి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం రూరల్ : అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా తన క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పిషిని జగన్నాధంనాయుడు, మన్నె కృష్ణానందం, కోటేశ్వరరావు, సాయి, జి.గణేష్, ఎల్.రవికుమార్, టి.రమేష్ తదితరులున్నారు.

శ్రీకాకుళం సిటీ : పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి

పలాస : విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న ఎమ్మెల్యే శిరీష

సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి అదనపు ఎస్‌పి పి.శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో టెక్కలి డిఎస్‌పి డి.లక్ష్మణరావు, ఎఒ గోపినాథ్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పలాస : మండలంలోని బ్రహ్మణతర్ల ఉన్నత పాఠశాలలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా వి.విఠల్‌రావు, బూరెల కృష్ణంరాజు, టి.గంగారాం, వడ్డి యాదగిరి, ఆళ్ల కృష్ణారావు పాల్గొన్నారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి ఎంపిడిఒ వసంత కుమార్, డిప్యూటీ ఎంపిడిఒలు మెట్ట వైకుంఠరావు, సవర ఉమాపతి, ఎఒ అనురాధ, సీనియర్ అసిస్టెంట్ మన్మథరావు, ఉమాదేవిలు పూలమాలలు వేశారు.

టెక్కలి : టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబూరు గోవిందమ్మ పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బేపల సతీష్‌కుమార్, చరిత్ర అధ్యాపకులు కోటేశ్వరరావు, రాజనీతి అధ్యాపకులు డాక్టర్ ధర్మారావు, అర్థశాస్త్ర అధ్యాపకులు రమేష్, రెయ్యమ్మ పాల్గొన్నారు.

నందిగాం : మండల పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి తహశీల్దార్ పి.సోమేశ్వరరావు, ఎంపిడిఒ కుమార్ పట్నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎఒ శ్రీకాంత్‌వర్మ, డిప్యూటీ ఎంపిడిఒ టి.హరికృష్ణ, ఉమాపతి, ఎపిఒ నాగరాజు, ఎపిఎం మనోరత్నం, పరిపాలన అధికారి నర్సింగరావు, నరేష్, రవి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తులసీబాయ్, జలజాక్షి పాల్గొన్నారు.

మెళియాపుట్టి : మండల పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా, ఎంఇఒలు ఎస్.దేవేంద్రరరావు, ఎం.పద్మనాభరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

నరసన్నపేట: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ వెంకటేశ్వర ప్రసాద్, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.లత, పోలాకి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ జి.రవికుమార్, డిప్యూటీ ఎంపిడిఒలు సంధ్యారాణి, పద్మావతి, ఎఒ సూర్యప్రకాష్ పొట్టిశ్రీరాములు చిత్రపటాలకు పూలమాలలు వేశారు.

నిరసన తెలుపుతున్న గొండ్యాలపుట్టుగ గ్రామస్తులు

వాస్తవాలు ప్రచురించాలి

కవిటి: పత్రికలు వాస్తవాలు ప్రచురించాలి కానీ ప్రజల్లో లేనిపోని అనుమానాలు కలిగించకూడదని మండలంలోని గొండ్యాలపుట్టుగ గ్రామస్తులు అన్నారు. ఆదివారం ఓ పత్రిక (ప్రజాశక్తి కాదు)లో వచ్చిన కథనం తమ గ్రామస్తుల మనోభావాలు దెబ్బతీసిందని అన్నారు. సదరు పత్రికను పట్టుకొని తమ నిరసన వ్యక్తం చేశారు. ఎక్కడో జరిగిందానికి తమ గ్రామానికి అంటకట్టడం సరికాదని, ఇకనైనా క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలు ప్రచురించాలని హితవుపలికారు. ఈ నిరసనలో ఎంపిటిసి ప్రతినిధి దుద్ది ధర్మారావు, మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ ప్రతినిధి దుర్యోధన, మరిడి బాలరాజు, కర్ణ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితునికి ఆర్థికసాయం

కవిటి: జైహింద్ సేవా ఫౌండేషన్ మరోసారి తన ఉదారత చాటుకుంది. మండలంలోని కొండిపుట్టుగకు చెందిన కొర్రాయి నీలయ్య కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స కోసం దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నాడు. విషయం తెలుసుకున్న జైహింద్ సేవా ఫౌండేషన్ సభ్యులు గ్రామానికి చేరుకుని రూ.8 వేలు నగదు, ఫౌండేషన్ సభ్యుడు బంగారి శోభన్ జన్మదిన సందర్భంగా రూ.2 వేలు విలువ చేసే నిత్యవసర సరుకులు అందించారు.

ఉద్యోగుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి- పలాస

ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తామని ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ మండల అధ్యక్షులు బోనెల గోపాల్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎన్‌జిఒ ఉద్యోగులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు పోరాడతామని పిలుపునిచ్చారు. ఉద్యోగులకు అండగా ఎన్‌జిఒ ముందంజలో ఉంటుందన్నారు. అనంతరం పలాసలో ఎన్‌జిఒ సంఘం భవనం ఏర్పాటుకు సభ్యత్వాలు వసూలు చేయాలని తీర్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పొట్నూరు శ్రీనివాసరావు,

మాట్లాడుతున్న గోపాల్

పంచాయతీ అధికారి సద్గుణబాబు, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ కొర్ల మన్మథరావు, కో-ఆపరేటివ్ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్ పట్నాయక్, కమర్షియల్ టాక్స్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాలు, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ప్రగడగిరి, మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉదయ శంకర్ పాత్రో, ట్రెజరీ అధికారి వాయిలపల్లి త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే లక్ష్యం

సన్మానిస్తున్న సభ్యులు

వజ్రపుకొత్తూరు : ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే సంస్థ లక్ష్యంగా ఉద్దానం అభ్యుదయ సేవా సమితి పనిచేస్తుందని వ్యవస్థాపకులు తామాడ లక్ష్మణరావు అన్నారు. మండలంలోని తామాడపేటలో ఉద్దానం అభ్యుదయ సేవా సమితి తృతీయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్దానం ప్రాంత ప్రజల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. అందరి సహకారం మరింత ఉత్తేజం ఇస్తుందన్నారు. ఉద్దానం ప్రాంతాన్ని జిల్లాలోనే ఉన్నతంగా నిలపాలనేది ఆశయం అన్నారు. అనంతరం ఇన్‌ఛార్జిలను నియమించి వారికి సన్మానించారు. అనంతరం రోడ్డుకిరువైపులా పది మొక్కలు నాటారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు గుంటు విజయ, మండల మహేష్, ఈశ్వర్, కర్ని వెంకటరమణమూర్తి, బొడ్డు బాబూరావు, దండుపాటి పవన్ కుమార్, సంతోష్‌కుమార్, కోళ్ల కృష్ణారావు, చొక్కాల శంకర్, హిమావతి, సుంకర రాణి, మండల సంతు పాల్గొన్నారు.

నూతన పంచాయతీకి తీర్మానం

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

మండల పరిధిలో ప్రస్తుతం ఎస్‌ఎం పురం గ్రామ పంచాయతీలో ఎస్‌ఎం పురం, లింగాలపేట, పోలీస్ క్వార్టర్స్, భానోజీరావుపేట గ్రామాలున్నాయి. లింగాలపేట, పోలీస్ క్వార్టర్స్ గ్రామ పంచాయతీ కార్యాలయానికి మూడు కిలోమీటర్లు దూరంలో ఉన్నాయి. ఆదే విధంగా లింగాలపేట, పోలీస్ క్వార్టర్స్ వద్ద 416 ఇళ్లు ఉన్నాయి. లింగాలపేట, పోలీస్ క్వార్టర్స్ వద్ద 1829 జనాభా ఉండడంతో ఆయా గ్రామ ప్రజల సౌకర్యార్థం ఎస్‌ఎం పురం పంచాయతీని రెండు గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరడంతో ఎస్‌ఎం పురం, భానోజీరావుపేట గ్రామాలను ఎస్‌ఎం పురం గ్రామ పంచాయతీగా, లింగాలపేట, పోలీస్ క్వార్టర్స్‌ను నూతనంగా లింగాలపేట పంచాయతీగా ఏర్పాటు చేయాలంటూ ఆయా గ్రామప్రజలు కోరడంతో పంచాయతీ పెద్దల సమక్షంలో గ్రామసభలో ప్రజలు ఆమోదం తెలిపినందున తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్. కూన సూర్యారావు, ఉప సర్పంచ్ జరుగుల్ల ఆటకేశ్వరరావు, ఎంపిటిసి-1 కింతల ఈశ్వరరావు, ఎంపిటిసి - 2 కూన ఈశ్వరమ్మ, మాజీ జిల్లా అధ్యక్షుడు చౌదరి బాబ్జి, డిసిపి చైర్మన్ చౌదరి అవినాష్, వార్డ్ మెంబర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న పోస్టల్ బాధితులు

న్యాయం జరిగే వరకూ పోరాటం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

న్యాయం జరిగే వరకూ ఆందోళన చేస్తామని పోస్టల్ బాధితులు హెచ్చరించారు. ఈ మేరకు ఇచ్ఛాపురం పోస్టర్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలుపుతూ సిబ్బందిని విధులకు వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ఇచ్ఛాపురం తపాలా కార్యాలయంలో రూ.3 కోట్లు ఖాతాదారుల సొమ్ము అవినీతికి పాల్పడ్డారని, ఇప్పటి వరకు తమ న్యాయం జరగలేదని అన్నారు. జూలై నెలలో పోస్టల్ కార్యాలయంలో జరిగిన సైబర్ స్కామ్‌లో 33 మంది ఖాతాదారులు నుంచి రూ.3 కోట్టు వరకు గల్లంతయ్యాయని అన్నారు. ఉన్నతాధికారులు ఇప్పటి వరకు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చదువులకు, పెళ్లి కోసం రూపాయి రూపాయి దాచుకున్న డబ్బులను పోస్టల్ సిబ్బంది అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.

విద్యార్థికి ప్రైజ్‌మనీని అందజేస్తున్న సంస్థ నిర్వాహకులు

నవోదయ మోడల్ పరీక్షలో విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి- ఆమదాలవలస

రాష్ట్రస్థాయి నవోదయ మోడల్ పరీక్షలో మండలంలోని పాత నిమ్మతోర్లువాడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి బి.యోజిత్ రెండవ ర్యాంకు సాధించాడు. నవంబరు 30న జిల్లా కేంద్రంలో హర్ష అకాడమీ అనకాపల్లి ఆధ్వర్యంలో నవోదయ రాష్ట్రస్థాయి మోడల్ పరీక్షను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ.12,500, తృతీయ బహుమతి రూ.6250 నగదును సంస్థ ప్రకటించింది. ఈ పరీక్షలో యోజిత్ రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించడంతో రూ.12,500 ప్రైజ్ మనీని సంస్థ నిర్వాహకులు అందజేశారు. ఈ విద్యార్థి తండ్రి బి.శేఖర్ అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. విద్యార్థి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించడంపై పాఠశాల హెచ్‌ఎం వి.శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి కె.ఎ.రాములు, సర్పంచ్ తదితరులు విద్యార్థికి అభినందనలు తెలిపారు.

క్రీడా దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి- పలాస

మండలంలోని బొడ్డపాడు ఉన్నత పాఠశాలలో చదువుతున్న క్రీడాకారులకు తెలుగు యువత మండల అధ్యక్షులు కిక్కర ఢిల్లీరావు తన సొంత నిధులు రూ.20 వేలతో 40 మంది క్రీడాకారులకు క్రీడా దుస్తులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడం ద్వారా మరింత ఉత్సాహంగా క్రీడాల్లో పాల్గొనడమే కాకుండా తమ ప్రతిభ చాటుకొనేందుకు అవకాశం ఉంటుందన్నారు. క్రీడా కారులకు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీర్రాజు మాష్టర్, పీడీ పద్మాలోచన, ఎస్‌ఎంసి చైర్మన్ గర్తం తులసీరావు, పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు దుష్యంత్, తామాడ త్రిలోచనరావు పాల్గొన్నారు.

హోంగార్డుకు సన్మానం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జిల్లా హోంగార్డు యూనిట్ విభాగానికి చెందిన ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ విభాగంలో పనిచేస్తున్న పి.సన్యాసిరావుకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి ఘన సన్మానం చేసి జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో పాటు తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేలు అందించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ హోంగార్డుగా ఆయన చూపిన క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీని అభినందించారు. 41 ఏళ్ల పాటు పోలీసు శాఖకు అందించిన తన సేవలను అంకితభావంతో అందించారన్నారు. కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి సిహెచ్ గోపినాథ్, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ కె.వి రమణ, కార్యాలయ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న క్రిస్టియన్లు

ఘనంగా సెమీ క్రిస్మస్

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలంలో ఈదిపురం ఆంధ్రా బాప్టిస్ట్ చర్చిలో 10వ వార్షికోత్సవం, సెమీ క్రిస్మస్ రేవ డి ఏలీయా ఆధ్వర్యాన సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిషప్ డాక్టర్ దానియేలు పాల్ క్రిస్మస్ వర్తమానం అందించారు. అధ్యక్షులు బిషప్ డాక్టర్ కొత్తపల్లి అబ్రహం, డాక్టర్ ప్రత్తి అన్వేష్, భీమ్ బెహరా, శేఖర్ పాస్టర్, రేవ మాలకి, మురళి పాస్టర్, బాబులు పాస్టర్, రేవ లుక్ ఆనంద్, రేవ ఎస్.సుధాకర్ పాల్గొని మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేశారు.

ఇంటర్ పరీక్షల్లో సంస్కరణలు

ఇంటర్ బోర్డు అధికారి ఎన్.మోహన్ కుమార్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో సంస్కరణలను ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు చేస్తున్నామని ఇంటర్మీడియట్ బోర్డు అధికారి ఎన్.మోహన్ కుమార్ తెలిపారు. శ్రీకాకుళం రూరల్ మండలం మునసబుపేటలోని గాయత్రి కాలేజ్‌లో ఇంటర్ బోర్డు ఆధ్వర్యాన సోమవారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మొదటి ఏడాది విద్యార్థులకు కొత్త సిలబస్ ప్రకారం ప్రశ్నాపత్రాలు వస్తాయని, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు మాత్రం పాత పద్ధతిలోనే పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఇచ్చే ఆన్సర్ బుక్‌లెట్ 24 పేజీలు కాగా, మొదటి సంవత్సరంలో కొన్ని

మాట్లాడుతున్న మోహన్ కుమార్

సబ్జెక్టులకు మాత్రం 32 పేజీల బుక్‌లెట్లను అందిస్తున్నట్లు వివరించారు. ఆర్ఐఒ ఆర్.సురేష్ కుమార్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎటువంటి నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించరాదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపాల్ బొమ్మలాట శ్యామసుందర్, ప్రిన్సిపాల్స్ అప్పలరాము, భీమేశ్వరరావు, యు.వి.ఎస్.వర్మ, గాయత్రి కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, జూనియర్ లెక్చరర్లు పాల్గొన్నారు.

'యూనివర్శిటీ పేపర్ లీక్' సందేశాత్మక చిత్రం

థియేటర్‌లో చిత్రాన్ని చూస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి- పొందూరు

ప్రస్తుత సమాజంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన ప్రాధాన్యతను తెలియజేసేలా సినీనటుడు, దర్శికుడు ఆర్.నారాయణ మూర్తి రూపొందించిన 'యూనివర్శిటీ పేపర్‌లీక్' ఎంతో సందేశాత్మక చిత్రమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం పొందూరు కెవిఆర్ థియేటర్‌లో ప్రదర్శిస్తున్న యూనివర్శిటీ పేపర్‌లీక్ చిత్రాన్ని దర్శికుడు ఆర్.నారాయణ మూర్తితో కలిసి చూశారు. ప్రస్తుతం విద్య, వైద్యం పేద ప్రజలకు అందుబాటులో తీసుకురావాల్సిన ఆవశ్యకతను ఎంతో గొప్పగా చూపించారన్నారు. అలాగే సినీనటుడు, దర్శకుడు ఆర్.నారాయణ మూర్తి మాట్లాడుతూ మనదేశంలో విద్య, వైద్యం అనేవి సేవారంగాలు అలాంటివి ఇప్పుడు వ్యాపార రంగాలుగా మారిపోయాయని, కొన్ని కార్పొరేట్ సంస్థలు తమ కళాశాలలో చదివిన వారికే ఫస్టు ర్యాంకులు వస్తాయని, ఉద్యోగాలు వస్తాయంటూ ప్రకటనలు ద్వారా తల్లిదండ్రులను మభ్య పెడుతున్నారన్నారు. దీనిని నమ్మిన తల్లిదండ్రులు ఆస్తులు అమ్ముకుని, అప్పులు చేసి ఆ కళాశాలల్లో పిల్లలను చేర్పిస్తున్నారని, దీంతో తమ కళాశాలల్లో ర్యాంకులు వస్తున్నాయన్న దానిని నిజం చేసేందుకు ఆయా యాజమాన్యాలు మాల్ ప్రాక్టిస్, పేపర్‌లీక్‌లకు పాల్పడుతున్నాయన్నారు. ఈ తరుణంలో బాగా చదివే విద్యార్థులకు ర్యాంకులు రాకుండా, చూచి రాతలకు పాల్పడుతున్న వారికే ర్యాంకులు వస్తున్నాయన్నారు. ఖద్దరుకు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పొందూరులో తన చిత్రానికి మంచి ఆదరణ లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే ఈ చిత్రాన్ని ప్రదర్శించిన కెవిఆర్ థియేటర్ యాజమాన్యం వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావులకు, ఎస్‌విసి డిస్ట్రిబ్యూషన్ అధినేత దిల్‌రాజుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ చిత్రాన్ని ఎమ్మెల్యే రవికుమార్‌తో కలిసి టిడిపి మండల అధ్యక్షుడు చిగిలపల్లి రామ్మోహన్, టిడిపి నాయకులు సీపాన శ్రీరంగ నాయకుడు, అన్నెపురాము, బలగ శంకర భాస్కరరావు, అనకాపల్లి శ్రీరంగనాయకులు, బాడాన శేషగిరి తదితరులు తిలకించారు.

పచ్చిమేత పశువులకు మేలు

నందిగాం: పచ్చిమేత పాడి పశువులకు మేలు చేకూరుతుందని నందిగాం పశుసంవర్ధకశాఖ ఎడిఎ పి.చంద్రశేఖరరావు అన్నారు. మండలంలోని సైలాడ, శివరాంపురం, తెంబూరు హర్షభాద, దిమిలాడ, లక్ష్మీదాసుపురం, పెద్దబాణాపురం రైతు సేవా కేంద్రాల వద్ద కృత్రిమ గర్భధారణ కిట్లను సోమవారం పంపిణీ చేశారు. మొత్తం 22 కేంద్రాలు, వజ్రపుకొత్తూరులోని 20 కేంద్రాలు, 14,100 కృత్రిమ గర్భధారణ లక్ష్యాన్ని సాధించామన్నారు. దీంతో పాటు ప్రతి కేంద్రంలో మొత్తం లింగ క్రమబద్ధీకరించబడిన వీర్యం కూడా

గర్భధారణ కిట్లను పంపిణీ చేసిన ఎడిఎ చంద్రశేఖరరావు

అందుబాటులో ఉందన్నారు. పశువుల పెంపకందారులు వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఎంజిఎన్ఆర్‌జిఎతో కలిసి ప్రభుత్వం పచ్చిమేత ఉత్పత్తిని ప్రారంభించిందని తెలిపారు. ఒక రైతు వంద శాతం సబ్సిడీగా 50 సెంట్ల వరకు పశుగ్రాస గడ్డిని పెంచాలన్నారు.

నడక ద్వారా జీవన విధానంలో మార్పు

ప్రజాశక్తి- అరసవల్లి

నడక ద్వారా ప్రతిమనిషి జీవన విధానంలో మార్పు వస్తుందని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ 102 జిల్లా గవర్నర్స్ కాన్ఫరెన్స్-2025 అరసవల్లిలోని ఎల్ఎన్ గ్రీన్స్ కన్వెన్షన్ హాల్‌లో ఆ సంస్థ జిల్లా గవర్నర్ కొంక్యాన మురళీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ వాకింగ్ చేయడం ద్వారా ఆరోగ్యం మెరుగుపర్చుకోవడంతో పాటు వాకర్స్ సంస్థ ద్వారా చేపట్టే కార్యక్రమాలు క్లబ్ ప్రతినిధులకు సంతృప్తి నిస్తాయన్నారు. యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయడంలో వాకర్స్ సంస్థ అందించిన సేవలను ప్రశంసించారు. మాజీమంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ నిరంతరం సేవలందించే వ్యక్తులుగా కొంక్యాన కుటుంబీకులకు పేరుందని, ఏ సంస్థలో పనిచేసినా ఆ సంస్థ పురోభివృద్ధికి కృషి చేస్తారన్నారు. కేంద్ర మాజీమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి మాట్లాడుతూ ఖర్చు లేకుండా ఆరోగ్యాన్ని మెరుగు పర్చుకొనేందుకు నడక దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, మున్సిపల్ మాజీ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, వాకర్స్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు డాక్టర్ నాగేంద్ర, వాకర్స్ ఇంటర్నేషనల్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పి.జి.గుప్త, ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం తదితరులు పాల్గొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల కోసం బిహెచ్ఆర్‌సి ప్రతినిధులు డాక్టర్ ప్రభు, సౌజన్య, రౌతు సూర్యనారాయణ రూపొందించిన పోస్టర్‌ను అతిధులు ఆవిష్కరించారు.

సమర్థవంతంగా ఏకీకృత కుటుంబ సర్వే

ప్రజాశక్తి- మెళియాపుట్టి

ప్రజల నుంచి సమగ్ర కుటుంబ, ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ సంబంధిత సమాచారాన్ని సేకరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వే సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపిడిఒ నరసింహప్రసాద్ పండా సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు సోమవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సర్వేలో సుమారు నెల రోజుల పాటు గడపగడపకూ వెళ్లి సందర్శించాలన్నారు. ఆ కుటుంబంలోని ప్రతి సభ్యుడి వివరాలనూ సేకరించాలని సూచించారు. సేకరించిన

మాట్లాడుతున్న ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా

సమాచారాన్ని ఇకెవైసి విధానంలో నమోదు చేసి సర్వేను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ ఎస్.దేవేందరరావు, ఎం.పద్మనాభం, ఇఒపిఆర్‌డి రామకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన గోవిందరాజులు

కోటబొమ్మాళి: బిసి వెల్ఫేర్ అండ్ ఇడబ్ల్యూఎస్ వెల్ఫేర్ హ్యాండ్ ల్యామ్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖమంత్రి ఎస్.సవితను రాష్ట్ర కళింగ వైశ్య సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు విజయవాడ క్యాంప్ ఆఫీసులో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం బిసి భవన్‌లో నిర్వహించనున్న కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారానికి రావాలని కోరారు. అనంతరం మంత్రికి దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో జోన్-1 ఉత్తరాంధ్ర బిసి కో-ఆర్డినేటర్ పూతి కోటేశ్వరరావు, శ్రీకూర్మనాథ ఆలయ ట్రస్టు బోర్డు మెంబరు అంధవరపు రాఘవ, జిల్లా కళింగ వైశ్య సంఘం కోశాధికారి కోరాడ రమేష్ పాల్గొన్నారు.

అభినందనలు తెలుపుతున్న హెచ్ఎం మాలతి

క్రీడా పోటీల్లో విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి- బూర్జ

రాష్ట్రస్థాయిలో జరిగిన మోడరన్ పెంటాథ్లిన్ ఆటల పోటీల్లో పాఠశాల విద్యార్థులు సత్తాచాటారని హెచ్ఎం వై.మాలతి తెలిపారు. జిల్లాస్థాయి మోడరన్ పెంటాథ్లిన్ మండలంలోని కె.కె.రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభతో జిల్లాస్థాయి ప్రథమ స్థాయిలో నిలిచారని ఆమె తెలిపారు. అదేవిధంగా రామ్మూర్తి నాయుడు స్టేడియంలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి మోడరన్ పెంటాథ్లిన్ ఆటల పోటీల్లో కలివరపు వాసుదేవరావు ప్రథమ స్థానంలో నిలిచాడని తెలిపారు. అలాగే కొరగంజి మహేష్ (అండర్ 17) స్థానంలోను, గొట్టి కావ్య (అండర్ 19) తృతీయ స్థానంలోను నిలిచారన్నారు. బూరాడ ఉదయ్ ద్వితీయ స్థానం సాధించాడు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను సోమవారం సర్పంచ్ కొరికాన సీతారాంరాజు, పిఇటి అప్పన్న, పీడీ ఎం.సునీత, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.

చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయం

సరుకులు అందజేస్తున్న తోటయ్యదొర, నాయకులు

లావేరు : చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎచ్చెర్ల ఎఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర అన్నారు. మండల కేంద్రం లావేరులో ముంథా తుపాను బాధిత చేనేత కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఇచ్చిన ఉచిత బియ్యం, పప్పు, పంచదారతో పాటు ఐదురకాల సరుకులను గతంలో 116 చేనేత కుటుంబాలకు పంపిణీ చేయగా ఇంకా అర్హులైన మరో 86 కుటుంబాలకు ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు, లావేరు టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి సురేష్‌ల కృషితో మంజూరైన 86 కుటుంబాలకు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవడం సిఎం చంద్రబాబునాయుడుకే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎం. శంకరరావు, విఆర్ఒ రమేష్, టిడిపి నాయకులు లంకలపల్లి శ్రీనివాసరావు, జగ్గన్నదొర, ఆనంద్, గండి సురేష్, ఉప్పు జీవానందం, వీరరాజు, ఎర్ర బాబ్జి, పలువురు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంధన వారోత్సవాలు

నరసన్నపేట: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.లత అధ్యక్షతన జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శక్తి వనరులు పొదుపు, పునరోత్పత్తి జరిగే గన శక్తి, జీవశక్తి, సౌర శక్తి, బయో గ్యాస్, జియో థార్మిక శక్తి, సమగ్రగా వినియోగించుకొని తద్వారా పర్యావరణ పరిరక్షణ ప్రకృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శాంతిహేమ, అధ్యాపకులు రవికుమార్, అన్నాజీరావు, త్రినాథరావు, ఢిల్లీశ్వరరావు, నాగరాజు, పవిత్ర పాల్గొన్నారు.

పలాస : విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని విద్యుత్ శాఖ ఇఇ జి.యజ్ఞేశ్వరరావు అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా కాశీబుగ్గ నుంచి పలాస విద్యుత్ శాఖ కార్యాలయం వరకు అధికారులు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. విద్యుత్‌శాఖ డిఇ కృష్ణమూర్తి, ఎఇలు వివేకానంద, నాగభూషణరావు పాల్గొన్నారు.